

# నవభూమి తెలంగాణ

అనుబంధం

01 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి :** సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు, ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు,అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు, విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు

- దేశవ్యాప్త జర్నలిస్టుల సమస్యలపై చర్చ

**సంగారెడ్డి బ్యూరో నవ భూమి:** మథుర ఉత్తరప్రదేశ్ లో సెప్టెంబర్ 28,29,30 తేదిలలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 77వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసాయి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్)లో మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు సోమవారం ముగిసాయి. చివరి రోజు మొదటి సెషన్స్ లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి ధారాసింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రెండవ సెషన్ లో హిమాచలప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూ జే ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్ అండ్ న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిపారు. ఈ సమావేశాలలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, కాన్ఫడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం యాదవ్, కార్యదర్శి పులిపలుపుల ఆనందం, మహిళా కార్యదర్శి శాంతకుమారి, నమ్రత భోరా, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధి వర్గం గవర్నర్ కు, మంత్రికి శాలువ కప్పి టీడబ్ల్యూజే ఎఫ్ మెమొంటోను బహుకరించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు కర్రా అనిల్ రెడ్డి, వివేకానంద,రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కంతేటి రమాదేవి, దయాకర్, మాజీ సభ్యులు కుడితాడు బాపురావు తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రంగా

# ఇంటి పరిసరాలు

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధులు దరిచేరవు
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- దేవరాంపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**కాటారం,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిది,:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిది లోని దేవరాంపల్లి గ్రామంలో సోమవారం రోజున ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి గుంటల లో నీరు నిలువ లేకుండ చూసుకోవాలని, దోమలు రాకుండా మెస్ డోర్ లు పెట్టుకోవాలని,సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా,కలరా,చికెన్ గున్యా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు, పాత టైర్లు,లేకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేసు కోవాలని తెలిపారు.వారం లో శుక్ర,మంగళ వారాలు డ్రై డే కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు.త్రాగు నీటిని కాచి వడబోసిన తర్వాతనే త్రాగాలని,జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల జ్వరాలకు రక్త పరీక్షలు ఉచితంగానే చేయబడుతాయని,ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్ఏచ్ డాక్టర్ పి వందన,హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ లు టి.సమ్మయ్య, ఏఎన్ఎం లు పి.రజిత,ఆశా వర్కర్ లు సరిత,జ్యోతి,లక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్. టి సేఫ్ యాప్‌లపై అవగాహన సదస్సు



## ప్రజా సేవలో దూసుకెళ్తున్న మాజీ ఉప సర్పంచ్











**కాటారం,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీ పరిది లోని పలు వీధులలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు నిర్వహించినప్పుడు రహదారి పై త్రవ్వి పైప్ లైన్ వేశారు.కానీ త్రవ్విన గుంతలను పూడ్చక పోవడంతో రహదారి పై గుంతలు భారీగా ఏర్పడి వాహన దారులకు ఇబ్బందికరంగా మారింది.చాలా సార్లు బైక్ లు క్రింద పడిన,ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా కోకొల్లలు.ఇట్టి విషయాన్ని కాటారం గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ కు గ్రామస్తులు తెలుపగా వెంటనే స్పందించిన నాయిని శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో కంకర,సిమెంట్ తో గుంతలను పూడ్చి రహదారులను క్లియర్ చేయించాడు.సమస్య పై వెంటనే స్పందించిన మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కలెక్టరేట్ ముందు నిరసన

**చొప్పదండి,సెప్టెంబర్30(నవ భూమి) :** తిరుమల తిరుపతి దేవస్థానం లో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రము చేసినందుకు నిరసనగా కరీంనగర్ కలెక్టరేట్ ముందు సోమవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నిరసన ప్రదర్శన లో భాగంగా అఖండ భజన సంకీర్తన లు ఆలపించారు. లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి హెచ్ పి, బజరంగ్ దళ్ నాయకులతో పాటు చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు, ఉత్తమ జిల్లా గాయకులు చీకట్ల లక్ష్మయ్య, జాతీయ అవార్డు గ్రహీత డోలక్ రాజు, పంజాల శ్రీధర్ ,అయ్యప్ప దీక్ష గురు స్వాములు దండే రవీందర్ పాల్గొన్నారు.



### మాదిగ ఉపకులాలకు ఎల్లవేళలా

# అండగా ఉంటాం

◆ మాదిగలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం :మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**పాపన్నపేట:సెప్టెంబర్30:నవభూమి** : మాదిగ, మాదిగ ఉప కులాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు వెల్లడించారు. పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు అల్లారం రత్నయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాదిగ, మాదిగ ఉపకులాగా ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల కోసం మాదిగలు పోరాడుతున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు మాదిగ రిజర్వేషన్లు ను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, దీన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. మాదిగల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని , వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు తమకు అండగా ఉంటే తాము వారి వెంట ఎల్లవేళలా ఉంటామని వెల్లడించారు. మాదిగ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తమ వంతు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు.అల్లారంకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలి.ఎల్లవేళలా కుల మతాలకతీతంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అల్లారం రత్నయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని, సమావేశానికి హాజరైన దళిత నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు విజ్ఞాపన పత్రం అందజేశారు. పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, కుల మతాలకతీతంగా బీదల పెన్నిధిగా పేరుగాంచిన రత్నయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి ఆయనకు సరియైనన్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్యార్ల రమేష్, తో పాటు దళిత సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి

◆ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 60... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల తో పాటు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిచడం తో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణ చర్యలుతీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కారం చూపి,ఆన్లైన్లో అప్డేట్ చేయాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు ప్రతి నెలా సమర్పించే ముందస్తు టూర్ డైరీలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఈ టూర్ డైరీ ప్రకారం ప్రతిరోజు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో శానిటేషన్ సమస్యల పరిష్కారానికి, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీరాజ్ శాఖ ఏఈలు, జిపి సెక్రెటరీలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యం గా కె జిబివి పాఠశాలలు, గురుకులాలు , సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని, త్రాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి దరఖాస్తుల విషయానికి వస్తే, రెవెన్యూ శాఖ 30, దరఖాస్తులు, సర్వే ల్యాండ్ రికార్డు 5, పౌరసరఫరాల శాఖ 2, పంచాయతీరాజ్ %ఒ% పి టి విభాగం 7, పురపాలక శాఖ 5, జిల్లా సంక్షేమ శాఖ 4, విద్యాశాఖ 1, వ్యవసాయ శాఖ నుంచి 3, వైద్య ఆరోగ్య శాఖ 1, ఎక్సైజ్ శాఖ 2 , దరఖాస్తులు అందాయని తెలిపారు తెలిపారు.అన్ని దరఖాస్తులను సత్వరమే పరిశీలించి, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కస్తూర్బాలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



**కాటారం,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి రకరకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి ఆట పాటలతో పాటు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు.బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చల్ల సునిత, ఉపాధ్యాయులు విజయ,సరిత,అరుణ,నళిని,కవిత,శిరీష,లక్ష్మి, మనిమాల,రాజమణి లు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**కాటారం,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో కుంభం రాంరెడ్డి ఇటీవలనే ఆనారోగ్యంతో మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ సోమవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసాడు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నరివేద్ది శ్రీనివాస్,జక్కు శ్రావణ్, లక్ష్మయ్య, కోట రమేష్,కన్నీరు స్వామి,పాగె రజాకర్,మహేష్,తాటి రాజకుమార్, చీర్ల బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లు,పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం

**కాటారం,సెప్టెంబర్30 నవభూమి ప్రతినిధి:** మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ జిల్లాల టీచర్స్,పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం యొక్క కాల పరమితి మార్చ్ 29 తో ముగియనున్న నేపథ్యంలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజక వర్గం లోని కాటారం మండలానికి సంబంధించిన టీచర్లు,పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందని కాటారం తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలియ జేశారు.ఈ ఓటర్ నమోదు ప్రక్రియ తేది.30/09/2024 నుండి తేది. 06/11/2024 వరకు కొనసాగుతుందని తెలిపారు.నవంబర్ 23 న ఓటర్ ముసాయిదా జాబిత,నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ,డిసెంబర్ 30 న ఓటర్ తుది జాబితాను ప్రచురణ చేయబడుమని తహసీల్దార్ నాగరాజు తెలిపారు. కావున కాటారం మండలంలోని టీచర్లు, పట్టభద్రులు తమ ఓటు హక్కు ను పైన తెలిపిన షెడ్యూల్డు ప్రకారం నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు.ధరఖాస్తు నమోదు చేసుకొనుటకు ఆన్లైన్ సైట్ ను ఉపయోగించుకోగలరని తెలియజేసాడు.

### ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

◆ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే







**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30, 2024 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతీకి చెందిన బర్గే ముక్తాబాయి తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మమ్మిడి జ్యోతి తన సదరం సర్టిఫికెట్ బ్లాక్ లిస్టులో పెట్టడం వలన దివ్యాంగ పెన్షన్ రావడం లేదని, పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం లక్ష్మి నగర్ కు చెందిన దుర్గం శ్యామ్ రావు తమ కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్నందున విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-టి మండలంలోని శివాపురం, పాతట్లగూడ, షేక్ అహ్మద్ గూడ గ్రామస్తులు తాము నిత్యవసరాలు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ గ్రామంలో ఎఫ్. పి. షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం మాలిని గ్రామానికి చెందిన సుర్పం సంతోష్ తాను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుడిగా పని చేస్తుండగా తొలగించారని తిరిగి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం మెట్లగూడ గ్రామానికి చెందిన ఎనగందుల సంజీవ్ తనకు పరుగు సేవల కింద ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సల్మా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అడదాస్నాపూర్ గ్రామానికి చెందిన మడవి తుకారం తన భూమికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన ఎండి. అహ్మద్ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 అభ్యర్థులకు సూచన

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి :** మహబూబాబాద్ జిల్లాలోని 2024 %ఙూజ% ( డిస్టిక్ సెలక్షన్ కమిటీ ) ఉపాధ్యాయుల రిక్రూమెంట్ ద్వారా వివిధ కేటగిరీలకు సంబంధించి 381 పోస్టులకు గాను నియామకము చేయవలసి ఉన్నది. కావున ఈ జిల్లాకు సంబంధించిన %ఙూజు% అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా ది 01-10-2024 మంగళవారం రోజున ఉదయము10.00 గంటలకు మహబూబాబాద్ లోని స్థానిక ఫాతిమా హైస్కూల్లో 1:3 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయబడుచున్నది. 1:3 నిష్పత్తి ప్రకారం వివిధ కేటగిరి సబ్జెక్టులలో స్కూల్ అసిస్టెంట్ , %ంస్త్ర. ూజూ%. హిందీ %శ్రీజూ% తెలుగు మరియు పీఈటీలు మొదలగు వారికి %ఙూజు ష్ట్రఎుస% వారిచే, అభ్యర్థులకు వ్యక్తిగతంగా తమ తమ %ఎవశ్రీశ్రీ% ఫోన్ కు మెసేజ్ లు కానీ. మెయిల్స్ కానీ పంపబడుతాయి. ఈ మెసేజ్ గాని, మెయిల్ గాని వచ్చినవారు మాత్రమే సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించు కొనుటకు ఉదయము 10:00 నుండి సాయంత్రము 5 గంటల వరకు స్థానిక ఫాతిమా స్కూలు యందు కౌంటర్లు సిద్ధము చేయబడినవి, ఇట్టి సమాచారమును ఫోను ద్వారా మెసేజ్ రూపంలో స్వీకరించబడిన అభ్యర్థు లకు మాత్రమే వెరిఫికేషన్ చేయబడును. ఒకవేళ ఐదు గంటల వరకు వెరిఫికేషన్ కాకుండా మిగిలిన వారు మరుసటి రోజు వెరిఫికేషన్ చేయబడును ఈ ప్రక్రియ అక్టోబర్ ఒకటవ తారీఖు నుండి ఐదవ తారీఖు వరకు నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి %ఎ% రాజేశ్వర్ తెలిపారు. మరియు అభ్యర్థులకు ముఖ్యంగా సూచించినదేమనగా ఇట్టి వెరిఫికేషన్కు వచ్చు అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లను అన్నింటిని తీసుకు రాగలరు, వీటితోపాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు ఏదైనా ఒక గజిటెడ్ ఆఫీసర్ గావించబడినవి వెరిఫికేషన్ కౌంటర్లలో అందజేయవలసి ఉండును, కావున అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందకుండా పూర్తి వివరాలతో పైన తెలిపిన ప్రకారముగా కౌంటర్లలో అందజేసినచో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తొందరగా, సవ్యంగా వెరిఫికేషన్ పూర్తి చేయుటకు గాను అభ్యర్థులందరూ సూచనలను పాటిస్తూ సహకరించగలరని కోరడమైనది

# ఆన్‌లైన్ సిస్టం ఉన్నా ఆగని దందా

**సుబేదారి-నవభూమి :** కలప, అటవీ ఉత్పత్తుల తరలింపు కోసం కేంద్ర అటవీ శాఖ వన్ నేషన్-వన్ పర్మిట్ పేరిట ఆన్లైన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. అయినప్పటికీ అటవీ అధికారుల అక్రమ వసూళ్ల దందా ఆగడం లేదు. గతంలో కలపకు మా న్యువల్‌గా పద్ధతిలో పర్మిట్లు ఇచ్చేందుకు టింబర్ డిపోలు, సామిల్ యజమానుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకునేవారు. ప్రస్తుతం ఆన్లైన్ విధానం ఉన్నా వారిలో మార్పు రాలేదని వారు వాపోతున్నారు.

# దేవాలయాలకు దారిపై ప్రజావాణిలో వినతి



**చొప్పదండ్,సెప్టెంబర్30(నవ భూమి):** చొప్పదండి లోని శివాలయం తదితర దేవాలయాలకు నూతన దారి కోసం పాత నక్ష దారి సర్వే నిర్వహించాలని కోరుతూ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ కార్యనిర్వహకుడు చీకట్ల లచ్చయ్య సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ నూతన దారి ఏర్పాటు వల్ల మంగళపల్లి, వెంకట్రావుపల్లి, కిష్టంపల్లి గ్రామాల ప్రజలకే కాకుండా మల్యాల ఎక్స్ రోడ్డు వరకు రహదారి సౌకర్యం ఏర్పడుతుందని తెలిపారు. స్మశాన వాటికకు వెళ్లే వారికి, దేవాలయాలకు వెళ్లే వారికి వేరువేరుగా దారులు ఉంటాయని దీనివల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు.

# ఘనంగా పోషణ మాసం నిర్వహణ



**నవభూమి. మోమిన్ పేట్.ప్రతినిధి :** మోమిన్ పేట్ సోమవారం నాడు మోమిన్ పెట్ మండలంలోని వెల్చల్ సెక్టర్ లో ప్రాజెక్టు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మర్పల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రవీణ మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమంలో ఆహారం ఆరోగ్యం గురించి మరియు గర్భిణి బాలింతలకు పిల్లల తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మరియు 3 సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షర అభ్యాసన కార్యక్రమం నిర్వహించారు.వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు సమావేశం సర్వహించి వారికి మాటలతో ఆటలతో ఆనందం కలిగించడం జరిగింది .అలాగే వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న సదుపాయాలను వివరించారు .వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ప్రాజెక్టు సిడిపిఓ ప్రవీణ ,సూపర్వైజర్ పుష్పలత వివిధ గ్రామాల అంగన్ వాడి టీచర్స్ మరియు ఆశా కార్యకర్తలు మరియు వయోవృద్ధులు పిల్లల తల్లులు బాలింతలు పాల్గొన్నారు.

# మీకో న్యాయం.. పేద ప్రజలకు ఒక న్యాయమా

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్

## మూసి బాధితుల పట్ల ప్రభుత్వ వ్యవహార శైలి కరెక్ట్ కాదు..




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ హైదర్‌షాకోట్‌లో మూసీ, హైడ్రా బాధితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరైనది కాదని బాలనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ అభిప్రాయపడ్డారు. కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి కట్టుకున్న ఇల్లు కుంటలో ఉందని, ఆయన తమ్ముడి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లో ఉందని.. ముందు మీ ఇండ్లు కూల్చుకొని తర్వాత పేద ప్రజల దగ్గరికి రావాలన్నారు. మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. బాధితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహిస్తున్నదని విమర్శించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి సారించాలని హితవు పలికారు. మూసీని ఆక్రమించి భవనాలు కట్టినవారిని అడ్డుకోవట్లేదన్నారు. పెద్దల జోలికి పోవడం లేదు కానీ పేదల ఇండ్లు మాత్రం కూలగొడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడికి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా అని రమేష్ నాయక్ ప్రశ్నించారు.

## హైకోర్టు ఆర్డర్‌తో నాకు సంబంధం లేదు

# నేను చెప్పిందే వేదం

- భూతగాదాలలో తాసిల్దార్ వ్యక్తిగత జోక్యం.
- డబ్బులు ఇస్తే చాలు ఎవరికైనా రక్షణ కల్పిస్తా!?
- హైకోర్టు ఆర్డర్ నాకు సంబంధం లేదు... చస్తే చావండి
- కురవి తాహసిల్దార్ చెప్పిందే ఫైనల్..! అట.



(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD

FRIDAY, THE THIRTEENTH DAY OF SEPTEMBER
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT:
THE HON'BLE SRI JUSTICE C.V. BHASKAR REDDY

CIVIL REVISION PETITION NO: 2896 OF 2024

Between:

Petitioners

AND

Respondent

IA NO: 1 OF 2024:

The aforesaid rule requires the applicant to issue notice to the opposite party before injunction is granted. Though, the Court has power to grant ex parte injunction without issuing notice or hearing the party who will be affected by such order, the said power can be exercised only under exceptional circumstances. Admittedly, in the impugned order dated 07.05.2024 passed in I.A.No.3 of 2024 in O.S.No.102 of 2024 by the trial Court, no reasons whatsoever have been assigned for granting ad-interim injunction in favour of the respondent/plaintiff.

Pending examination of the issues raised in this revision petition, there shall be interim stay of operation of the impugned order dated 07.05.2024 passed in I.A.No.3 of 2024 in O.S.No.102 of 2024 by the trial Court, for a period of four (4) weeks from today.

List on 18.10.2024.

SD/- A.V.S.PRASAD
ASSISTANT REGISTRAR

//TRUE COPY//

SECTION OFFICER

To,
1. The Principal Junior Civil Judge, cum Judicial First Class Magistrate, Mahabubabad.
2. Tejavath Sathish, S/o. Tharya, R/o. Vepachettu Thanda, H/o. Narayanapuram Village, Kuravi Mandal, Mahabubabad District. (BY RPAD along with a copy of petition and grounds)
3. One CC to Sri P.Ramulu, Advocate (OPUC)
4. One Spare Copy

**కురవి-నవభూమి:** భూవివాదంలో సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తనకు సంబంధం లేదని కురవి తహసిల్దార్ అన్నారని బాధిత గిరిజన రైతులు తేజావత్ రాందాస్, ఉంమ్లు లు ఆరోపించారు. ఇదే మండలంలోని నారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 131 లో తమకు వారసత్వంగా 30 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుంటున్నామని అట్టి భూమిపై మాజీ ఎమ్మెల్యే బంధువుల కన్ను పడడంతో భూమి మొత్తం తమదేనంటూ ప్రతివాదులు తేజావత్ సతీష్ ఇతర వ్యక్తులతో తప్పుడు హద్దులను సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించి కేసు నంబర్ %ూా 102/2024 ×.ూా% 03/2024 ద్వారా తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగిందని ఇంజక్షన్ ఆర్డర్ అమలు కొరకు తహసిల్దారుతో పాటు ఎస్సై బైరు గోపి కలిసి భూమిపై వచ్చి అట్టి భూమిలో బాధితులు వెళ్ళవద్దని తమకు ఆదేశించారని... అప్పటినుండి అట్టి భూమిపై బాధితులు వెళ్లకుండా అధికారుల గౌరవ మేరకు ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో భూమి కబ్జాకు గురైందని కబ్జాదారులకు రక్షణ కల్పించవద్దంటూ తెలుపగా అవేమీ పట్టించుకోకుండా భూ ఖబ్జాదారులకు మాజీ ఎమ్మెల్యే బంధువులకు రక్షణ కల్పించారు. దీంతో మీరు కూడా కోర్టులను ఆశ్రయిస్తే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రక్షణ కల్పిస్తామని మోఖా పై వచ్చిన అధికారులు తమకు హామీని ఇచ్చారన్నారు. మూడు నెలల తర్వాత బాధితులు తేజావత్ రాందాస్, ఊమ్లా సోదరులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా అట్టి భూమిపై తెలంగాణ హైకోర్టు ఆర్డర్ %జ్రూ% 2896/2024 ఆదేశాలు ఇచ్చినప్పటికీ హైకోర్టు ఆదేశాలతో నాకు సంబంధం లేదని నేను మొఖాపై ఏదైతే చెప్పాను అదే ఫైనల్ అంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తహసిల్దార్ అక్రమంగా ఎమ్మెల్యే బంధువుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్లు బాధితులు ఆరోపించారు. అయితే ఎవరి హద్దులను వారికి చూపించి సమస్య పరిష్కారం చేయాల్సిందిగా బాధితుల పక్షాన ఉమ్లు కుమారుడు తాహాసిల్దార్ ని కలిసి ఇద్దరు పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించాలని వేడుకొనుగా సదరు పెద్దమనుషుల ఆధ్వర్యంలోనే పరిస్థితి తీవ్రతరంగా ఉన్నదని తాము సర్వే చేసి ఎవరి హద్దులు వాళ్లకు చూపించాలని చెప్పారు దీంతో అట్టి వివాదం కేసులో ఉన్నందున కోర్టు ఆదేశాలు తీసుకొస్తే పటిష్టంగా అమలుపలస్తానని చెప్పడం జరిగిందన్నారు, జరిగిన పరిణామాల్లో భాగంగా తమకు హైకోర్టు ఆదేశాలు స్టే ఆర్డర్ వచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం జరిగింది. హైకోర్టు ఆదేశాలనే పక్కన పెడతారా అంటూ పలువురు విస్మయానికి గురి అవుతున్నారు. ఈ విషయమై సోమవారం తాహసిల్దార్ కార్యాలయానికి బాధితుడు రాందాస్ వెళ్లగా ఆయనపై తాహసిల్దార్ విషం కట్టినట్లు మాట్లాడుతూ కులాహంకార ధోరణితో మాట్లాడినట్లు బాధితుడు రాందాస్ తెలిపారు. ఈ విధంగా తహసిల్దార్ గిరిజన రైతులపై నివారించి బూతు పురాణాలు అందించిన సునీల్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు తెలిపారు. తాహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు :జరిగిన ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ని సోమవారం ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. న్యాయం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వెళితే పురుగుల మందు తాగి చచ్చిపోండని ఉచిత సలహా ఇస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాహసిల్దార్‌పై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆవేదన వెళ్లగక్కారు. ఈ ఘటనపై కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు వారు తెలిపారు.

# మహిళా కళాశాలలో బతకమ్మ

## తెలంగాణ పూల పండుగ బతుకమ్మ సంబరాలు

**హన్మకొండ సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడి కోలాటం ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి మధు శ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే కవిత, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే భాగ్యలక్ష్మి, డాక్టర్ ఏ రవీందర్, డాక్టర్ జోత్స్న, అన్నపూర్ణ, డాక్టర్ సుజాత, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ కవిత డాక్టర్ రాజేందర్, డాక్టర్ విజయ, డాక్టర్ జి కవిత, డాక్టర్ సంధ్య, బోధ నేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జా చేసిన మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో రాంపూర్ ప్రజల ఫిర్యాదు



**నర్సాపూర్ నవభూమి :** అక్రమంగా రెండు కుంటలను కబ్జా చేసిన ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం నాడు ప్రజావాణిలో కొల్చారం మండల తహసిల్దార్ గఫర్ మియాకు రాంపూర్ గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. మల్లేశం గౌడ్ , రాంపూర్ ప్రజలు మాట్లాడుతూ గ్రామ శివారులోని కప్పలగుంట, తేనెల కుంటల భూమిని దాదాపు 10 ఎకరాలు కబ్జా చేసి ఎస్ ఎల్ ఎమ్ ఐ కంకర మిషన్ యాజమాన్యం యంత్రాలతో చదును చేసి అక్రమంగా సాగు చేసుకుంటున్న మాజీ సర్పంచ్ సామల యాదగిరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వ భూమిలో అధికారులు పాతిన ప్రభుత్వ భూమి బోర్డును సైతం తొలగించి దాదాపు 8 ఎకరాల అసైన్డ్ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నాడు. కుంటలు, అసైన్డ్ భూమిని కబ్జా చేసిన సామల యాదగిరి పై చర్యలు తీసుకొవాలని తహసిల్దార్ ను కోరారు. స్పందించిన తహసిల్దార్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కు పిర్యాదు పై ఎండాస్ చేసి తక్షణమే సర్వే చేసి హద్దులు చూస్తూ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇరిగేషన్ ఏఈ ని ఆదేశించారు. మాజీ సర్పంచ్ వెంకటేశం,నెల్లి రాజు, మల్లేష్, శ్రీశైలం, మోహన్ , సోమ శేఖర్ తదితరులు ఉన్నారు.

# నీటి గుంతను తొలగించాం

### సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

### డి ఈ నాగరాజు





**నర్సాపూర్ నవభూమి: :** గుంతలో నిలిచిన నీటిని జేసీబీ సహాయంతో మురికి కాలువలోకి వెళ్ళేటట్టు కాలువ తీసి నీటిని తొలగించారు. సోమవారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాలతో ఆర్ అండ్ బి డిఈ నాగరాజ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, మాజీ సర్పంచ్ (గజినీ) వెంకట గౌడ్, సీనియర్ నాయకులు పట్లోరి అనిల్ కుమార్ సహకారంతో కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా కమాన్ వద్ద సంగారెడ్డి వెళ్లే అప్రోచ్ రోడ్ పైన నిల్చున్న నీళ్లను జెసిబి తొలగించెందుకు కృషి చేశారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని డి ఈ నాగరాజు అన్నారు.

# మీషో గోల్డ్ నాణ్యమైన ఉత్పత్తుల డిమాండ్

- తీర్చడానికి విక్రేతలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 30, (నవభూమి) :** భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో, వివిధ వర్గాలలో సరసమైన ప్రీమియం ఉత్పత్తుల యొక్క క్యూరేటెడ్ ఎంపిక అయిన మీషో గోల్డ్‌ను పరిచయం చేసింది. సెప్టెంబరు 2023లో ప్రారంభించినప్పటి నుండి, మీషో గోల్డ్ ప్లాట్‌ఫారమ్‌లో వారి మొత్తం అనుభవాన్ని మెరుగుపరిచే విధంగా అమ్మకందారులకు మరియు అంకితమైన మద్దతుతో సాధికారతను అందించింది."గోల్డ్" ట్యాగ్ ధర, నాణ్యత మరియు అనుకూలమైన కస్టమర్ సమీక్షలతో సహా బహుళ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఉత్పత్తులకు అందించబడుతుంది, అవి గొప్ప విలువను అందజేస్తాయని నిర్ధారిస్తుంది. తదనంతరం, 'గోల్డ్' ట్యాగ్‌తో ఉన్న ఉత్పత్తులు స్థిరమైన సానుకూల రేటింగ్‌లు మరియు ఫీడ్‌బ్యాక్ ద్వారా కస్టమర్ నమ్మకాన్ని పొందాయి, వాటి 100% నిజమైన నాణ్యత మరియు విశ్వసనీయతను హైలైట్ చేస్తాయి. విశ్వసనీయత మరియు నాణ్యతకు చిహ్నంగా గోల్డ్ ట్యాగ్‌తో, మీషో సరసమైన ప్రీమియం విభాగంలో విక్రేతలకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది, వారి నాణ్యమైన ఉత్పత్తులను ప్రదర్శించడానికి వారికి వేదికను అందిస్తుంది. గత సంవత్సరంలో, సరైన ధర, ఆకర్షణీయమైన ఎంపిక మరియు 100% నిజమైన నాణ్యతకు నిబద్ధత ద్వారా విలువను అందించడంపై ప్రోగ్రామ్ యొక్క దృష్టితో సమలేఖనం చేసిన విక్రేతలు గొప్ప విజయాన్ని సాధించారు. మీషో గోల్డ్ ట్యాగ్‌తో ఉన్న ఉత్పత్తులు సరైన ధర, నాణ్యత మరియు సానుకూల కస్టమర్ సమీక్షలు వంటి అంశాల కలయిక కారణంగా యాప్‌లో మెరుగైన దృశ్యమానతను పొందాయి, దాని విభిన్న విక్రయదారుల సంఘం వృద్ధి మరియు విజయాన్ని పెంచడంలో సహాయపడతాయి నాణ్యత, స్థోమత మరియు విక్రేత మద్దతుపై దృష్టి సారించడంతో, మీషో గోల్డ్ ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించింది, వినియోగదారులకు విశ్వసనీయమైన ఉత్పత్తులను అందిస్తూనే విక్రయదారుల వృద్ధిని ప్రోత్సహిస్తోంది. మీషో ఆవిష్కరణలు మరియు విస్తరింపులను కొనసాగిస్తున్నందున, ఇది విక్రేతలు మరియు కస్టమర్‌ల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను ఒకే విధంగా అందించే శక్తివంతమైన మార్కెట్‌ప్లేస్‌ను రూపొందించడానికి అంకితం చేయబడింది.

### షీ టీమ్స్. టి సేఫ్ యాప్‌లపై

# అవగాహన సదస్సు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి :** జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ ర్యాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద సోమవారంన మహబూబాబాద్ పట్టణంలోని పులిపాటి ప్రసాద్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థినీ విద్యార్థులకు కి షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తు పదార్థాలపై,భరోసా యొక్క విధులు అది ఏ విధంగా పనిచేస్తుంది, ఎవరైనా ఈవిటిజంకి గురైనప్పుడు షీ టీం ని ఎలా సంప్రదించాలి పిటిషన్ ఏ విధంగా ఇవ్వాలి అనే విషయాలపై అవగాహన కల్పించినారు ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా లిటి - సేఫ్‌లి యాప్ గురించి వివరిస్తూ దీనినే క్లుప్తంగా ట్రావెల్ సేఫ్ అని పిలుస్తారని, ఈ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని వివరించారు. యాప్ ని డౌన్లోడ్ చేసుకొని లాగిన్ అవ్వగానే - మానిటరింగ్, డయల్ 100 ఆప్షన్లు కనిపిస్తాయి. మానిటరింగ్ నొక్కి చేరుకోవలసిన ప్రదేశం, వెళుతున్న వాహనం వివరాలు అందిస్తే చాలు పర్యవేక్షణ మొదలవుతుంది. అత్యవసరమైతే 100 నొక్కితే సరి పోలీసులు అలాట్ అవ్వడమే కాదు మీ లొకేషన్ ఆధారంగా సంబంధిత పోలీస్ స్టేషన్ కు వివరాలు వెళ్తాయి. ఐదు నిమిషాల్లో పోలీసులు మీ యొక్క మొబైల్ నెంబర్ కు ఫోన్ చేస్తారు, మీరు స్పందించకపోతే నేరుగా మీ లొకేషన్ కి వచ్చేస్తారు.యాప్ లోనే కాదు వెబ్సైట్లోనూ ఈ సేవలు పొందవచ్చు. ప్రయాణం ప్రారంభించే ముందు వివరాలు నమోదు చేసి, మానిటరింగ్ రిక్వెస్ట్ పెట్టుకుంటే చాలు ఎలాంటి భయం లేకుండా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు . స్మార్ట్ ఫోన్ లేని వాళ్ళు ప్రయాణానికి ముందు 100కు డయల్ చేసి లిఐవిఆర్‌లి ద్వారా 8 నెంబర్ ని క్లిక్ చేసి వివరాలను తెలియజేస్తే మానిటరింగ్ స్టార్ట్ అవుతది. మన యొక్క లొకేషన్ ను సెల్ టవర్ ఆధారంగా పోలీసులు గుర్తిస్తారు. రిక్వెస్ట్ పెట్టాక ప్రతి 15 నిమిషాలకు ఫోన్ ఆటోమేటిక్ సేఫ్టీ మెసేజ్ లేదా కాల్ వస్తుంది. వాటికి స్పందిస్తే మనం సురక్షితంగా ఉన్నామని పోలీసులు ధృవీకరించుకుంటారు. లేదంటే లొకేషన్ ఆధారంగా పోలీసులు మనం ఉన్న చోటుకు వచ్చేస్తారు అని విద్యార్థిని విద్యార్థులకు టి సేఫ్ యాప్ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. స్మార్ట్ ఫోన్ ఉన్నవాళు ఈ యొక్క ట్రావెల్ షేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఈ యొక్క సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, అరుణ, పార్వతి రమేష్ ,భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ సాహితీ మేడం మరియు భరోసా సపోర్టు పర్సన్ బేబీ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ పులిపాటి ప్రసాద్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ అధ్యాపక సిబ్బంది జరీనా, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నర్సాపూర్ నవభూమి:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రం కొల్చారంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నిరుడి చిన్న రాములు (52) ఉదయం 6 గంటలకు నిత్యం లాగా తన ఇంటి పక్కన గల గేదెల కొట్టం లోకి పాలు పితకడానికి కొట్టం లోకి వెళ్లగా కొట్టంలో బల్బు రాక పోవడంతో బల్బు సరి చేస్తూ ఉండగా ప్రమాద వషాత్తు విద్యుత్ వైరు తగిలి రాములు మేడ కు మరియు ఎడమ చేయి బొటన వేలుకి చూపుడు వేలుకి షాక్ తగిలి అక్కడిక్కడే మరణించాడు. మృతుడి భార్య మైసమ్మ పిర్యాది మేరకు యస్ ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించి పోస్ట్ మార్టం చేయించారు. మృతునికి ఇద్దరు భార్యలు ఉన్నారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి అశ్రునయనలతో అనంతరం అంత్యక్రియలు చేశారు.



# మండల కేంద్రానికి బీబీఎస్ మెడికల్ సీట్ల సాధించిన విద్యార్థులు






**వీపనగండ్ల, అక్టోబర్ 1 నవభూమి :** వీపనగండ్ల గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థిని విద్యార్థులు మెడికల్ విభాగంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. వివరాల ప్రకారం వీపనగండ్ల గ్రామానికి చెందిన జె. గంగన్న,శ్యామల దంపతుల కుమారుడు జె.అఖిల్ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో , దయ్యపు రాధాకృష్ణ రేణుక దంపతులకు కుమారుడు డి వికాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించగా, ఎం.గోపి కూతురు ఎం. అఖిల సంగారెడ్డి జిల్లాలోని ఎం.ఎన్.ఆర్ మెడికల్ కళాశాలలో సీటు పొందగా, మేడిపల్లి నాగేశ్వర్ రెడ్డి కూతురు యామిని రెడ్డి కరీంనగర్ జిల్లాలో మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. గ్రామం నుంచి నలుగురు విద్యార్థులు మెడికల్ సీటు సాధించడం పట్ల వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# సీనియర్ సిటిజెన్స్‌ను గౌరవిద్దాం.. సామాజిక ఒంటరితనాన్ని దూరం చేద్దాం

## దేవుని గుట్ట తండ మాజీ సర్పంచ్ రాములు నాయక్

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** సమాజంలో సీనియర్ సిటిజనుల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, సామాజిక ఒంటరితనాన్ని దూరం చేద్దామని దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాముల నాయక్ పిలువునిచ్చారు. సోమవారం ఈ మేరకు మండల పరిధిలోని దేవుని గుట్ట తాండా గ్రామపంచాయతీ లో సీనియర్ సిటిజన్ వేడుకలను అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులు తదితరులు హాజరైనారు. సీనియర్ సిటిజన్ సమస్య, వారి హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫన్నీ బాయ్, స్కూల్ టీచర్ రోజా రాణి, అంగన్వాడీ టీచర్ యాదమ్మ అంగన్వాడి ఆయా జ్యోతి, సీనియర్ సిటిజన్ లక్ష్మణ్, గమ్మి, మల్లమ్మ, చీనాబాయి, బాలు నాయక్, కార్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం




**కాటారం,సెప్టెంబర్ 30 నవభూమి ప్రతినిధి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కె)లో సోమవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రైతులకు సంబంధించిన విషయాల పై కొన్ని తీర్మానాలు చేశారు.రైతు రుణ మాఫీ లో బాగంగా ఎలాంటి ఆకాంక్షలు లేకుండా అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేయగా అట్టి విషయం పై సభ్యులు తీర్మానం చేసారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిగే కార్యక్రమాల గురించి చర్చించి,పలు తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ ధబ్బేట స్వామి,డైరెక్టర్లు చీమల సత్యం,జక్కుల అజయ్ కుమార్,ఐలి రాజబాబు, మారుపాక రాజేశ్వరి,అయిత కృష్ణవేణి, బాసాని హిమాకర్, వేమునురి ప్రభాకర్ రెడ్డి,బండి రమేష్, దండ్రు రాజయ్య, రైతులు రమేష్ రెడ్డి, సుధాకర్,సడవలి,సమ్మయ్య, పురుషోత్తం,రాజయ్య,మల్లయ్య,సీఈఓ ఎడ్ల సతీష్,ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఐఎస్ఓ 9001-2015, ఐఎస్ఓ 27001-2022 సర్టిఫికేషన్ సాధించింది

**హైదరాబాద్, 30 సెప్టెంబర్(నవ భూమి):** హైదరాబాద్ ఆధారిత బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (బిసిఎస్) ఐఎస్ఓ 9001-2015 మరియు ఐఎస్ఓ 27001-2022, సర్టిఫికేషన్‌లు ప్రముఖ ఐటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, ఐఎస్ఓ 900 అవార్డును పొందినట్లు సగర్వంగా ప్రకటించింది.2015 మరియు ఐఎస్ఓ 27001-2022 ధృవపత్రాలు, నాణ్యత నిర్వహణ, సమాచార భద్రత మరియు సేవా శ్రేష్ఠతకు దాని నిబద్ధతను మరింత పటిష్టం చేస్తాయి.అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఈ ధృవపత్రాలు బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ యొక్క ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి మరియు సురక్షితమైన, అధిక-నాణ్యత ఐటీ పరిష్కారాలను అందించడంలో దాని అంకితభావానికి నిదర్శనం. ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ మరియు ఐఎస్ఓ 27001:2022 ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాధించిన సర్టిఫికేషన్‌లు. ఐఎస్ఓ 9001:2015 ధృవీకరణ బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ క్లయింట్ అంచనాలను నిలకడగా చేరుకోవడం ద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచే బలమైన నాణ్యత నిర్వహణ వ్యవస్థను నిర్వహిస్తుందని నిర్ధారిస్తుంది. ఐఎస్ఓ 27001:2022 ధృవీకరణ సంస్థ యొక్క సున్నితమైన సమాచారం యొక్క సమర్థవంతమైన నిర్వహణను ప్రదర్శిస్తుంది, గోప్యత, సమగ్రత మరియు డేటా లభ్యతను నిర్ధారిస్తుంది.బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ యొక్క సి ఎఫ్ ఓ, హెూల్ టైమ్ డైరెక్టర్, మనోజ్ శాండిల్య తెలకపల్లి మాట్లాడుతూ, "ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్‌లను సాధించడం మా సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది నాణ్యత, భద్రత మరియు సర్వీస్ డెలివరీ యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ ధృవీకరణలు మా బృందం యొక్క కృషి మరియు అంకితభావం యొక్క ప్రత్యక్ష ఫలితం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్‌లకు అసాధారణమైన విలువను అందించే మా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి."

BLUE CLOUD SOFTECH
serving technology better

# స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్

## స్కూల్స్, రెసిడెన్షియల్ సొసైటీస్ కోసం

Standard Capita
Markets Limited

**హైదరాబాద్, 30 సెప్టెంబర్ (నవభూమి):** స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్. ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్ బి ఎఫ్ సి), భారతదేశం అంతటా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు మరియు ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవి) మొబిలిటీ సొల్యూషన్‌లకు మద్దతునిచ్చే లక్ష్యంతో సమగ్ర నిధుల చొరవను ప్రకటించింది. గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ని అమలు చేయడంలో కంపెనీలకు సహాయం చేయడంపై ఈ చొరవ దృష్టి సారిస్తుంది, ఇది మరింత స్థిరమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన ఇంధన ల్యాండ్‌స్కేప్‌కు దోహదపడుతుంది. భారతదేశం యొక్క పెరుగుతున్న క్లీన్ ఎనర్జీ ప్రయత్నాలకు అనుగుణంగా, స్టాండర్డ్ క్యాపిటల్ యొక్క నిధులు సౌర ఫలకాలను మరియు ఇతర పునరుత్పాదక ఇంధన వ్యవస్థలను వ్యవస్థాపించే ప్రాజెక్టులకు క్లిష్టమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి. భారతదేశం క్లీన్ ఎనర్జీ రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది, 2023 నాటికి ఇప్పటికే 68 జి డబ్ల్యు సౌర సామర్థ్యం వ్యవస్థాపించబడింది. ఈ పుష్ 2030 నాటికి 500 జి.డబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే దేశం యొక్క పెద్ద లక్ష్యంలో భాగం. గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు అందుబాటులో ఉండేలా చేయడానికి ప్రత్యేకంగా విద్యా సంస్థలు మరియు రెసిడెన్షియల్ సొసైటీల కోసం రూపొందించబడిన జీరో-కాస్ట్ ఈఎంఐ ఫైనాన్సింగ్‌ను ప్రారంభించడం ఈ చొరవ యొక్క ప్రధాన అంశం. జీరో-కాస్ట్ ఈఎంఐ పథకం ప్రత్యేకమైన, వడ్డీ రహిత రీపేమెంట్ నిర్మాణాన్ని అందిస్తుంది, సంస్థలపై ఆర్థిక భారాన్ని సులభతరం చేస్తుంది మరియు స్థిరమైన శక్తిని విస్తృతంగా స్వీకరించడానికి వీలు కల్పిస్తుంది. ఈ సేవను అందించడం ద్వారా, విద్యా మరియు నివాస రంగాలలో గ్రీన్ ఎనర్జీ ఉద్యమాన్ని నడపడంలో స్టాండర్డ్ క్యాపిటల్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చొరవ కింద ప్రతి ప్రాజెక్ట్ ?50 లక్షల పరిమాణంలో ఉంటుంది, కంపెనీలు స్థిరమైన ఇంధన పరిష్కారాలను స్కేల్‌లో రూపొందించడానికి అవసరమైన వనరులను యాక్సెస్ చేయగలవని నిర్ధారిస్తుంది. ఈ చొరవలో భాగంగా, క్విక్ టచ్ ఇప్పటికే విద్యా సంస్థల్లో సౌర ఫలకాలను అమర్చడానికి ప్రణాళికలను ప్రకటించింది. 'ఈ చొరవ తమ కార్బన్ పాదముద్రలను తగ్గించడానికి కంపెనీలకు శక్తినిస్తుంది, జాతీయ ఇంధన లక్ష్యాలకు అనుగుణంగా పచ్చటి ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుంది' - గౌరవ్ జిందాల్, క్విక్‌టచ్ ఎం.డి

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకున్నరు



**నవ భూమి :** వాంకిడి ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలంలోని టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారి పై శనివారం రాత్రి 10:30లకు పెట్రోలింగ్ చేస్తుండగా పక్కా సమాచారంతో మహారాష్ట్ర వైపు నుంచి వస్తున్న కంటేనర్ లారీని ఆపి తనిఖీ చేస్తే 9 ఆవులు , రెండు గేదెలు, దూడలు 2 ఉన్నాయి. పశువులను తరలిస్తున్న వ్యక్తులను విచారించగా మధ్యప్రదేశ్ లోని చింద్వాడ జిల్లాకు జగన్నాథ్ రాథోడ్ చెందిన పశువులను కరనైర్ లారీలో తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో %ూ%.1 జగన్నాథ్ రాథోడ్ %ూ/ూ%, సీతారాం,%ూ%2. సురేందర్ యాదవ్ %ూ/ూ% ద్వారక యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న పశు వులను కాగజ్ నగర్ గోశాలకు తరలించి, లారీని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

